క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీ విజయం ఖాయం



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు బందెనవాజ్

గోనెగండ్ల: సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మిగనూరు నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ విజయం ఖాయమని ఆ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు బందెనవాజ్ స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. గోనెగండ్లలో సోమవారం నిర్వహించిన ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేసిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ముస్లింల అభ్యున్నతికి సీఎం ఎంతో కృషి చేశారన్నారు. జగనన్న పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పించిన జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామ ని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక, ఎంపీ అభ్యర్థి బీవై రామయ్యను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని కోరారు. వైఎస్సార్‌సీపీ నాయకులు మాబువలి, రఫీ, నదిముల్లా, చింతపండు రహిమాన్ తదితరులు ఉన్నారు.

మరో రెండు నామినేషన్లు

ఎమ్మిగనూరుటౌన్: సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఎమ్మిగనూరు అసెంబ్లీ స్థానానికి ఆరోరోజైన మంగళవారం రెండు నామినేషన్లు దాఖలయ్యాయి. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఖాశింవలి, బీఎస్పీ నుంచి కె.రాఘవేంద్ర రెండో సెట్ నామినేషన్ దాఖలు చేసినట్లు ఆర్‌ఓ చిరంజీవి తెలిపారు.

రూ.1.20 లక్షల నగదు స్వాధీనం

ఆలూరు రూరల్: ఎలాంటి ఆధారాలు లేకుండా తీసుకువెళ్తున్న రూ.1,20,000 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ ఓబులేషు బుధవారం తెలిపారు. మంగళవారం రాత్రి స్థానిక గుంతకల్లు జంక్షన్ వద్ద ఆదోనికి చెందిన ఓ వ్యక్తిని ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు తనిఖీ చేయగా అతని వద్ద రూ.1.20 లక్షల నగదు ఉన్నట్లు గుర్తించారు. నగదుకు సంబంధించి ఎలాంటి ఆధారాలు చూపకపోవడంతో సీజ్ చేసి వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నట్లు చెప్పారు.

మూడు దుకాణాల్లో చోరీ

ఎమ్మిగనూరురూరల్: స్థానిక 167 జాతీయ రహదారి అగ్నిమాపక కేంద్రం సమీపంలోని మూడు కూల్‌డ్రింక్ దుకాణాల్లో దొంగతనం జరిగింది. రోజు మాదిరిగానే దుకాణ యజమానులు సోమవారం రాత్రి షాపులకు తాళం వేసి ఇంటికి వెళ్లారు. ఇదే అదునుగా బావించిన దొంగలు దుకాణాల వెనక వైపు రేకులను తొలగించి లోపలికి ప్రవేశించి సిగరెట్లు, హోటల్ సరుకులు, రూ.20 వేల నగదును దోచుకెళ్లారు. మంగళవారం దుకాణాలకు వచ్చిన యజమానులు చోరీ జరిగినట్లు గుర్తించి పట్టణ పోలీసులకు సమాచారం అందించారు. యజమానులు హరికృష్ణ, తిమ్మరాజు, భీమలింగకు చెందిన దుకాణాల్లో రూ.35 వేల విలువ చేసే సిగరెట్లు, రూ.20 వేల నగదు చోరీకి గురైనట్లు బాధితులు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు పట్టణ పోలీసులు చెప్పారు.

ట్యాంకర్లతో నీటి సరఫరా

మద్దికెర: మండల పరిధిలోని ఎం.అగ్రహారం గ్రామంలో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ విజయుడు, ఈఓ సుధాకర్ అన్నారు. మంగళవారం నీటి ట్యాంకర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో వైభవంగా నిర్వహించే పక్కీరప్ప తాత ఉత్సవాలు, అలాగే వేసవిని దృష్టిలో పెట్టుకొని ట్యాంకర్లతో నీటిని సరఫరా చేస్తున్నామన్నారు. ప్రజలు నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



నదికైరవాడి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటరాముడు

నందవరం: మండలంలోని పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్, మండల ఆర్‌ఓ దాసరి ఓబులేసు, ఎన్నికల సూపర్‌వైజర్ ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటరాముడు పరిశీలించారు. వారు మంగళవారం నందవరంతో పాటు ముగతి గ్రామంలోని పోలింగ్ బూత్‌లు 4, 5, 6, 7, 8, 36, 37, 38, 40, 54, 55, 56, 57, 58లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ బూతులలో మౌలిక సదుపాయాలను పర్యవేక్షించామన్నారు. మండలంలో 58 పోలింగ్ కేంద్రాలను బీఎల్‌ఓలు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.ఎన్నికల సూపర్‌వైజర్ ఏఎస్‌ఓ సూర్యప్రకాష్, బీఎల్‌ఓలు ఉన్నారు.

విజయోత్సవ ర్యాలీ

ఎమ్మిగనూరుటౌన్: స్థానిక మాచాని సోమప్ప జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు పదో తరగతి ఫలితాల్లో 74 శాతం ఉత్తీర్ణత సాధించి సత్తా చాటారు. పాఠశాలలో ఉత్తీర్ణత శాతం పెరగడంతో పాఠశాల హెచ్‌ఎం కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు మంగళవారం విద్యార్థినులతో కలిసి బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. పాఠశాల నుంచి విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.

పండుగలా నామినేషన్



నామినేషన్ వేసేందుకు వస్తూ అభివాదం చేస్తున్న వైఎస్సార్‌సీపీ ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి బుసినె విరూపాక్షి, పక్కన ఎంపీ అభ్యర్థి బీవై రామయ్య



వైఎస్సార్‌సీపీ జెండాలతో కార్యకర్తల కోలాహలం

- అట్టహాసంగా వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విరూపాక్షి నామినేషన్
- 25 వేల మందికిపైగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు, అభిమానులు
- సాయిబాబామందిరం నుంచి భారీ ర్యాలీ

ఆలూరు: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుసినె విరూపాక్షి మంగళవారం అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. స్థానిక ఉపాధ్యాయనగర్ కాలనీలోని సాయిబాబా మందిరం నుంచి అంబేడ్కర్ సర్కిల్ మీదుగా గుంతకల్లు చౌరస్తా ఏటీఎం వరకు పార్టీ శ్రేణులు, అభిమానులతో ర్యాలీ నిర్వహించారు. మండుటెండను లెక్కచేయకుండా దాదాపు 25 వేల మందికి పైగా తరలివచ్చారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని ఎన్నికల రిటర్నింగ్ అధికారి డి.రామునాయక్‌కు నామినేషన్ పత్రాలను అభ్యర్థి విరూపాక్షి అందజేశారు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు సత్యనారాయణమ్మ, ఎంపీ అభ్యర్థి బీవై రామయ్య, పార్టీ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు తెర్నెకల్ సురేంద్రరెడ్డి, కోట్ల హరిచక్రపాణి రెడ్డి, వైకుంఠం మల్లికార్జునచౌదరి, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ మసాల పద్మజ, మహిళా సంఘం నాయకురాలు శశికళ, పార్టీ జిల్లా కోశాధికారి కొత్తకాపు మధుసూదన్ రెడ్డి, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు యశోదమ్మ, సౌమ్యారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, ప్రేమనాథ్‌రెడ్డి, నారాయణరెడ్డి, ఏరూరుశేఖర్, కృష్ణమోహన్, ఎంపీపీలు రంగమ్మ, నెట్టికంటమ్మ, హేమలత, లక్ష్మీదేవి, ఉమాదేవి, తదితరులు ఉన్నారు.

వైఎస్సార్‌సీపీ ప్రభంజనాన్ని అడ్డుకోలేరు

ఆలూరు: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుసినె విరూపాక్షి విజయం ఖాయమని పార్టీ కర్నూలు ఎంపీ అభ్యర్థి బీవై రామయ్య, జిల్లా జేసీఎస్ కో–ఆర్డినేటర్ సురేంద్రరెడ్డి, నాయకులు వైకుంఠం మల్లికార్జునచౌదరి, కోట్ల హరిచక్రపాణిరెడ్డి తదితరులు స్పష్టం చేశారు. వారు మంగళవారం ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి బుసినె విరూపాక్షి నామినేషన్ అనంతరం ఆయనతో కలిసి విలేకరులతో మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో కులం, మతం, పార్టీలు చూడకుండా అర్హతే ప్రామాణికంగా ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలను అందించారని గుర్తుచేశారు. గ్రామ స్థాయి నుంచి అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు, సంక్షేమ పథకాలను ప్రతిఒక్కరికీ అందించడంతో ప్రజలు మరోసారి జగనన్నే సీఎం కావాలని కోరుకుంటున్నారన్నారు. ఈ విషయాన్ని టీడీపీ నాయకులు జీర్ణించుకోలేక నిత్యం ప్రభుత్వంపై బురద చల్లడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. ఎన్నికల వేళ టీడీపీ అధినేత చంద్రబాబు అలవిగాని హామీలు ఇస్తూ మరోసారి ప్రజలను మభ్యపెట్టేందుకు చూస్తున్నారని, ఎవరూ నమ్మవద్దన్నారు. అధికారమే లక్ష్యంగా కుట్రలు పన్నుతున్న కూటమికి ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కొనసాగాలంటే మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



దారికి ఇరువైపులా నిలబడి అభ్యర్థి విరూపాక్షిని స్వాగతిస్తున్న ప్రజలు



నామినేషన్ అనంతరం మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి విరూపాక్షి, ఎంపీ అభ్యర్థి బీవై రామయ్య



ఆస్పరి నుంచి బయలుదేరుతున్న పార్టీ శ్రేణులు



హోలహర్వి నుంచి వాహనాల్లో తరలివెళ్తున్న కార్యకర్తలు



చిప్పగిరి నుంచి బైక్ ర్యాలీ చేపట్టిన అభిమానులు



ఎల్లార్తి నుంచి బయలుదేరుతున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

గెలిపించండి.. సేవకురాలిగా పనిచేస్తా



బుట్టా రేణుక సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన పలు గ్రామాల ఎస్సీ, బీసీ నాయకులు

ఎమ్మిగనూరుటౌన్: తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు సేవకురాలిగా పనిచేస్తానని అభ్యర్థి బుట్టా రేణుక ఓటర్లను అభ్యర్థించారు. ఆమె మంగళవారం ఉదయం పట్టణంలోని 32వ వార్డులో కౌన్సిలర్ యు.పద్మ, వార్డు ఇన్‌చార్జ్ కోటకొండ నరసింహులు, రాష్ట్ర కుర్ణికరికల కార్పొరేషన్, శాప్‌నెట్ వర్క్ చైర్మన్లు బుట్టా శారదమ్మ, మాచాని వెంకటేష్, పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ప్రతి గడపకు వెళ్లి జగనన్న మంజూరు చేసిన సంక్షేమ పథకాలు, వాటిని పారదర్శకంగా లబ్ధిదారులకు అందించిన విధానాన్ని వివరిస్తూ, మహిళలు, వృద్ధులను ఆప్యాయంగా పలకరిస్తూ వైఎస్సార్‌సీపీకి మద్దతు ఇచ్చి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ఆమె మాట్లాడుతూ.. గత టీడీపీ పాలనలో చంద్రబాబునాయుడు హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశారని గుర్తు చేశారు. దీంతో ప్రజాదరణ కోల్పోయిన టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు కూటమి కట్టి కుట్రలు పన్నుతూ ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకొనేందుకు వస్తున్నారని ఆ పార్టీ నాయకులను నమ్మి మళ్లీ మోసపోవద్దని సూచించారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న జగనన్నను మరోసారి సీఎం చేయాలని, సంక్షేమం, అభివృద్ధికి కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీకి మరోసారి పట్టం కట్టాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని విన్నవించారు. జిల్లా వక్ఫ్ బోర్డ్ ఉపాధ్యక్షుడు రియాజ్‌అహమ్మద్, పార్టీ పట్టణ కార్యదర్శి వీరేంద్ర, టౌన్‌బ్యాంక్ చైర్మన్ యూకే రాజశేఖర్, నాయకులు వీజీఆర్ కొండయ్య, విశ్వనాథ్ రమేష్, రఫీక్, వీరేష్, విజయ్‌కుమార్, భక్తార్, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మిగనూరులో మహిళను ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక

వైఎస్సార్‌సీపీలో చేరికలు

నియోజకవర్గంలోని సోమలగూడూరు, కనకవీడు, పార్లపల్లె, ఏనుగుబాల, కులుమాల తదితర గ్రామాలకు చెందిన ఎస్సీ, బీసీ సంఘాల నాయకులు మంగళవారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక సమక్షంలో ఆ పార్టీలో చేరారు. పూలే అంబేడ్కర్ సేవాసంస్థ అధ్యక్షులు నరసన్న, ప్రతిభ భారతి, మల్లెల ఆల్‌ఫ్రెడ్‌రాజు, కొండాపురి రహంతుల్లా, ఖిబులా హుసేన్ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన దినాకర్, పెద్ద జాన్, వీరేష్, సుందరం, ఉసేని, జయన్న, ఏసుదాస్, సుందరం, నరసింహ, దేవపుత్ర తదితరులకు ఆమె కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపుకోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

చీని తోట దగ్ధం

గోనెగండ్ల: మండల పరిధిలోని బైలుప్పల గ్రామ శివారులో చీని తోటకు మంగళవారం మధ్యాహ్నం నిప్పంటుకుని 30 మొక్కలు కాలిపోయాయి. వివరాలు.. గ్రామానికి చెందిన మాధవ రెడ్డి తనకు సొంతమైన బైలుప్పల - బి.అగ్రహారం గ్రామాల మధ్య ఉన్న 2.50 ఎకరాలలో భూమిలో చీని పండ్ల తోటను సాగు చేశాడు. రోడ్డు పక్కనే తోట ఉండడంతో మంగళవారం మధ్యాహ్నం అటుగా వెళ్లిన గుర్తు తెలియని వ్యక్తులు సిగరెట్ తాగి ఆర్పకుండా పారవేశారు. ఎండ తీవ్రతకు ముళ్ల పొదలకు నిప్పంటుకుని తోటలోకి వ్యాపించాయి. దాదాపు 30 మొక్కలు కాలిపోగా పక్కనున్న వాటికి సెగ తగలడంతో మాడిపోయాయి. గమనించిన స్థానికులు రైతుకు సమాచారం ఇవ్వడంతో పొలానికి వెళ్లి నీళ్ల ట్యాంకర్‌తో మంటలను అదుపుచేసేందుకు ప్రయత్నించారు. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా వారు వచ్చి మంటలను అదుపుచేశారు. బాధిత రైతు మాధవ రెడ్డి మాట్లాడుతూ.. మధ్యాహ్నం వరకు పొలం దగ్గరే ఉన్నాను. భోజనం చేసేందుకు ఇంటికి వెళ్లగా అంతలేనే తోటకు నిప్పంటుకుందని ఫోన్ వచ్చిందని వాపోయారు. మరో పది రోజుల్లో దిగుబడి వచ్చే దశలో ఇలా జరిగిందని ఆవేదన వ్యక్తం చేశాడు. దాదాపు రూ.4 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు కోరాడు.



మంటల్లో కాలిపోయిన చీని తోట

విస్తృత ప్రచారం

వైఎస్సార్‌సీపీతోనే రాష్ట్ర భవిష్యత్తు



ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని వృద్ధురాలిని విన్నవిస్తున్న బుట్టా సాహితి

ఎమ్మిగనూరుటౌన్: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక గెలుపునకు ఆమె కోడలు సాహితి మంగళవారం పట్టణంలో విస్తృత ప్రచారం చేపట్టారు. స్థానిక మాలకొండయ్య ఆస్పత్రి ఏరియాలోని 32వ వార్డులో ఇంటింటి ప్రచారం చేపట్టి మరోసారి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి సంక్షేమ ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. వృద్ధులను, మహిళలను ఆప్యాయంగా పలకరిస్తూ ఎమ్మెల్యేగా బుట్టా రేణకను గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తారని వివరించారు.

చరిత్రలో నిలిచిపోయేలా జగనన్న పాలన



పుట్లూరులో బుట్టలు అల్లుకుంటున్న వ్యక్తితో మాట్లాడుతున్న ఎంపీపీ, జెడ్పీటీసీలు

కృష్ణగిరి: పేద ప్రజల సంక్షేమం కోసం లెక్కలేనన్ని పథకాలు అమలు చేయడం ద్వారా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోయేలా పరిపాలన సాగించారని ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకటరామిరెడ్డి, జెడ్పీటీసీ కేశఈ సుభాషిణి, మండల కన్వీనర్ ఆర్‌బీ వెంకటరాముడు అన్నారు. మండల పరిధిలోని పుట్లూరు, కర్లకుంట, మాదాపురం గ్రామాల్లో వారు మంగళవారం సర్పంచ్ బోయ సర్వేశ్వరి, ఎంపీటీసీ చాకలి ఎల్లమ్మతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి సంక్షేమ ప్రభుత్వాన్ని స్థాపించాలని కోరారు. టీడీపీ నాయకుడు చంద్రబాబు 14 ఏళ్ల పాలనలో గుర్తుండిపోయే ఒక్క పథకమైనా ప్రవేశపెట్టారా అని ప్రశ్నించారు?. పార్టీ నాయకులు మధుసూదన్‌రెడ్డి, కాంతరెడ్డి, శేషిరెడ్డి, నాగేశ్వరరెడ్డి, కుళ్లాయప్ప, శివన్న, శ్రీనివాసులు, మధు, మల్లికార్జున, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్‌కు ఓటేస్తే అభివృద్ధికి ముందడుగు



సోగనూరులో ప్రచారం చేస్తున్న ఎంపీటీసీ మధుసూదన్ రెడ్డి

ఎమ్మిగనూరురూరల్: ఫ్యాన్ గుర్తుకు ఓటు వేస్తే రాష్ట్రాభివృద్ధికి ముందగుడు వేసినట్లేనని వైఎస్సార్‌సీపీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పేర్కొన్నారు. వారు మంగళవారం గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. సోగనూరులో ఎంపీటీసీ మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతూ ఎంపీ అభ్యర్థి బీవై రామయ్య, ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుకను అఖండ మోజార్టీతో గెలిపించాలంటూ ప్రచారం నిర్వహించారు. నాయకులు గిడ్డారెడ్డి, బాలకృష్ణారెడ్డి, కృష్ణవర్దన్‌రెడ్డి, సోమన్న, సుభాన్, దస్తగిరి, చిన్న సుభాన్, గోవిందు, యర్రన్న, గిర్ని రంగన్న తదిరతులు పాల్గొన్నారు. అలాగే 1వ వార్డులో కౌన్సిలర్ నాగేష్ప ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలంటూ ప్రచారం నిర్వహించారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి



ప్రచారం చేస్తున్న కంగాటి రామ్మోహన్‌రెడ్డి

వెల్దుర్తి(కృష్ణగిరి): మే 13న జరిగే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను ఆశీర్వదించాలని ఆ పార్టీ యువ నాయకుడు కంగాటి రామ్మోహన్ రెడ్డి కోరారు. మండల పరిధిలోని ఎల్ కొట్టాల, ఎస్ పేరేముల గ్రామాలలో పార్టీ మండలాధ్యక్షుడు బొమ్మన రవిరెడ్డి, దేశాయ్ సమీర్‌కుమార్ రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు పంచుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి జగనన్నను మరోసారి సీఎంగా గెలిపించాలని కోరారు. అలాగే ఎమ్మెల్యేగా కంగాటి శ్రీదేవి, ఎంపీగా బీవై రామయ్యను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సర్పంచ్ రాధాకృష్ణారెడ్డి, రామిరెడ్డి, శివరామకృష్ణారెడ్డి, వెంకట్రాముడు, కేశన్న, కిష్టన్న, ఎల్ కొట్టాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థిపై కేసు నమోదు

ఎమ్మిగనూరురూరల్: నామినేషన్ కార్యక్రమంలో నిబంధనలు అతిక్రమించిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థితో పాటు మరో ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్‌ఐ రమేష్‌బాబు మంగళవారం రాత్రి తెలిపారు. ఎస్‌ఐ మాట్లాడుతూ.. ఉదయం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాశీంవలి నామినేషన్ దాఖలు చేశారని, నిబంధనల ప్రకారం నామినేషన్ కేంద్రంలోకి ఐదుగురికి మాత్రమే అనుమతి ఉందని చెప్పారు. అభ్యర్థి కాశీంవలి ఆరుగురితో వెళ్లి నామినేషన్ వేసినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించినందున కాశీంవలితో పాటు మరో 5 మందిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయం ఖాయం

తుగ్గలి: సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి వైఎస్సార్‌సీపీ అఖండ విజయం ఖాయమని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. జొన్నగిరిలో మంగళవారం ఆమె ఇంటింటి ప్రచారం చేపట్టారు. గడప గడపకు వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన మేలును గుర్తు చేస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. టీడీపీ అధినేత చంద్రబాబు, ఆ పార్టీ నాయకులకు ఎన్నికలు వస్తేనే ప్రజలు గుర్తుకొస్తారని ఎద్దేవా చేశారు. పేదలకు మంచి చేయడం చంద్రబాబుకు నచ్చదని, అందుకే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు నిత్యం అడ్డుపడుతూ వచ్చారని గుర్తు చేశారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా సీఎం జగనన్న సంక్షేమాన్ని, అభివృద్ధిని ఎక్కడా ఆపలేదన్నారు. ఎన్నికలప్పుడు ఓట్ల కోసం వచ్చే టీడీపీ నాయకులను నమ్మవద్దని ప్రజలకు సూచించారు. జొన్నగిరిలో ఎస్సీ కాలనీ ప్రధాన రోడ్డులో సీసీ రోడ్డు నిర్మించి ఏళ్ల నాటి సమస్యను పరిష్కరించామన్నారు. ఐదేళ్లలో జొన్నగిరి సచివాలయ పరిధిలోనే సంక్షేమ పథకాలు, అభివృద్ధికి రూ.48.42 కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. జగనన్న పాలనలో మేలు జరిగిఉంటే ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి ఎంపీగా బీవై రామయ్యను, ఎమ్మెల్యేగా తనను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీ నాయకులు లోకనాథరెడ్డి, నాగప్ప, భాస్కర్‌రెడ్డి, దేవి, పక్కీరప్ప, తేరప్ప, సోమశేఖర రెడ్డి, రఘు, అనుమన్న, శ్రీనివాసులు, దివాకర్ పాల్గొన్నారు.



జొన్నగిరిలో ఓట్లు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

నేడు మారెళ్లలో ప్రచారం

ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి బుధవారం సాయంత్రం మారెళ్లలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల, సచివాలయ అధ్యక్షులు జిట్టా నాగేష్, హనుమంతు తెలిపారు. పార్టీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక

మద్దికెర: మండలానికి చెందిన పలువురు టీడీపీ కార్యకర్తలు మంగళవారం పత్తికొండకు వెళ్లి ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి సమక్షంలో మైనారిటీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఖాజావలి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. కరూర్ చాంద్‌బాష, బాయిగడ్డ ఫకృద్దీన్, చాకలి రంగస్వామి, దర్గా ఖాజా మల్లి, అమీర్‌బాషతో పాటు మరో పది మంది పార్టీలో చేరగా ఎమ్మెల్యే శ్రీదేవి కండువాలు కప్పి ఆహ్వానించారు.



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

చంద్రబాబుకు బుద్ధి చెప్పాలి

పత్తికొండ రూరల్: ముస్లింలకు రిజర్వేషన్లు రద్దు చేస్తామంటున్న బీజేపీతో జతకట్టిన చంద్రబాబుకు ఎన్నికల్లో తగిన బుద్ధిచెప్పాలని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, ఎమ్మెల్సీ ఇషాక్‌బాషా పిలుపునిచ్చారు. పత్తికొండలోని షాదీఖానాలో మంగళవారం ఏర్పాటుచేసిన ముస్లింల ఆత్మీయ సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. చంద్రబాబు కేసుల నుంచి బయట పడేందుకే బీజేపీతో జతకట్టారన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ ముస్లింలకు 4శాతం రిజర్వేషన్ కల్పిస్తే రాజకీయంగా ముస్లింల ఎదుగుదలకు జగనన్న ఎంతో కృషి చేస్తున్నారన్నారు. మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ, ముస్లిం మైనారిటీ జిల్లా అధ్యక్షుడు హఫీజ్‌మహమ్మద్ ఇలియాజ్‌బాషా, జిల్లా మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

రమణీయం.. రథోత్సవ వైభవం

సాక్షి నెట్‌వర్క్: ఊరూవాడ ఆధ్యాత్మిక భావం వెల్లివిరిసింది. ఆయా గ్రామాల్లో స్వాముల వారి కల్యాణోత్సవాలు, ఊరేగింపులు, రథోత్సవాలతో భక్తజనం పులకించింది. ఆలయాల్లో శాంతి హోమాలు, ప్రత్యేక పూజలు, స్వామివారి సేవలో పాల్గొని భక్తులు తరించారు. అశేష జనవాహిని మధ్య స్వాముల వారి రథోత్సవాలు అంగరంగ వైభవంగా సాగాయి. భక్తులు స్వామివారిని దర్శించుకుని తన్మయత్వం చెందారు.



చిన్నహోతూరులో సిద్ధ రామేశ్వర స్వామి రథం



గోవర్ధనగిరిలో రథాన్ని లాగుతున్న భక్తులు



గజ్జహళ్లిలో అశేష భక్తజనం మధ్య పోతులింగేశ్వర స్వామి రథోత్సవం




హత్తిబెళగల్‌లో సోమేశ్వరుని రథోత్సవం



కడిమెట్లలో రథోత్సవంలో పాల్గొన్న బుట్టా రేణుక, ఎర్రకోట జగన్ తదితరులు



నందవరంలో పంపాపతి స్వామి రథోత్సవం



కడిమెట్లలో చెన్నకేశవస్వామి రథోత్సవం



బల్లోటేశ్వర స్వామి రథోత్సవం